بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ   نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ   وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 15.03.2024 (Telugu)**

# పవిత్ర రమజాన్ శుభములు, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాల ఆధారంగా నిష్ఠాపరతను పొందుట గురించి విజ్ఞానపూరిత ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 15.03.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ
نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ○
اَيَّامًا مَّعْدُوْدٰتٍ ؕ فَمَنْ كَانَ مِنْكُمْ مَّرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ؕ وَعَلَى الَّذِيْنَ يُطِيْقُوْنَهٗ فِدْيَةٌ
طَعَامُ مِسْكِيْنٍ ؕ فَمَنْ تَطَوَّعَ خَيْرًا فَهُوَ خَيْرٌ لَّهٗ ؕ وَاَنْ تَصُوْمُوْا خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం, సూరతుల్ బఖరహ్ సూక్తులు 184,185 పఠించిన తర్వాత వాటి అనువాదం ప్రవేశపెట్టుతు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఓ విశ్వాసులారా! మీరు (ధార్మికులు కావలయునను) ఉద్దేశ్యముతో మీ కంటే పూర్వమున్న వారికి విధింపబడినట్లే మీకును ఉపవాస నియమము విధింపబడి యున్నది. (ఈ ఉపవాస నియమము) నిశ్చిత దినములకే పరిమితమై యున్నది. కాని మీలో ఎవరికైనను అనారోగ్యమున్నచో లేక ప్రయాణము నందున్నచో మీరప్పుడు ఉపవాసము చేయక మరెప్పుడైనను ఉపవాసము చేసి ఆ నిర్ణీత సంఖ్యను (పూర్తి చేసుకోనవలయును). ఎవరికైనను (ఉపవాసము చేయలేని) స్థితి ఏర్పడినచో ఒక పేద వానికి అన్నము పెట్టగలిగిన (సామర్థ్యము వున్నచో) పెట్టుట కర్తవ్యము. బుద్ధి పూర్వకముగా విధేయుడై ఎవ్వడైనను సత్కార్యము చేసినచో అతనికి అది మంచిదే. ఇది తెలిసి ఉపవాసము చేసినచో మీకది మంచిది.

ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారం రమజాన్ మాసం ప్రారంభమైనది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇది మహా గొప్ప శుభముల మాసం. ఈ నెలలో అల్లాహ్ తఆలా తన దాసులను కరుణించుటకు మహా దయాళువుగా మారుతాడు. అల్లాహ్ తఆలా సాధారణ రోజులలో కూడ తన దాసులను ఎంతగానో కరుణిస్తాడు. దానిని మనం ఊహించుకోలేము. ఈ నెలలో ప్రత్యేకంగా షైతాన్‌ను బంధించి, అతని పిడికిలి నుండి బయటపడే ఏర్పాట్లు అందిస్తాడు. దీనిని ఉదహరించుటకు మన వద్ద పదాలు లేవు. గడిచిన రోజులలో ప్రార్థనలలో మన ద్వారా కలిగిన అలసత్వములను దూరము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా ఈ నెలలో తగిన ఏర్పాట్లు చేశాడు.

రమజాన్ నెలలో మస్జిదులలో దర్స్ ఇవ్వబడతుంది. ఇలాగే ఎమ్.టి.ఏ.లో కూడ ప్రసారమవుతుంది.

దీనిని సద్వినియోగం చేసుకోవలెను. అల్లాహ్ తఆలా అల్లాహ్ తఆలా సామీప్యమును అన్వేషించుటకు ప్రయత్నించవలెను. అనంతరం ఈ వాతావరణ ప్రభావంను మనం మన జీవితముల శాశ్వత భాగంగా మార్చుకోవలెను. తద్వారా అల్లాహ్ తఆలా శుభములకు, ఉపకారములకు మనం శాశ్వత వారసులం కాగలము. ఒక తల్లి తన బిడ్డ తప్పిపోయినత తర్వాత ఆమెకు లభించినప్పుడు ఆమెకు ఎంత ఆనందం కలుగుతుందో అంత ఆనందం, అంత కంటే ఎక్కువ ఆనందం అల్లాహ్ తఆలా వైపు తన దాసుడు వచ్చినప్పుడు అల్లాహ్ తఆలాకు కలుగుతుంది. తన దాసుని పట్ల ఆనందపడినప్పుడు అల్లాహ్ తఆలా అతణ్ణి అంతులేని విధంగా కరుణిస్తాడు. రమజాన్‌లోని ఈ వాతావరణంను సద్వినియోగం చేసుకున్నచో మనం అదృష్టవంతులవుతాము.

అల్ బఖరహ్ అధ్యాయంలోని ఈ సూక్తులలో అల్లాహ్ తఆలా నిష్ఠాపరత అవలంభిస్తు తన ఆదేశాలను పాటించాలని సూచించినట్లే మరికొన్ని ఆదేశాలను కూడ ప్రస్తావించాడు. నిష్ఠాపరతను పాటించుటయే ఉపవాసాల ఉద్దేశ్యం. రమజాన్‌లో తమ ఇరుగు పొరుగున ఉన్న పేదలను ధనికులు ఆదుకోవలెను. విందుల తరహాలో పెద్ద పెద్ద ఇఫ్తారీలు నిర్వహించుటను నేను ఇష్టపడను. ఇవన్ని దర్శనం, దురాచార రూపము దాల్చినవి. రమజాన్‌లో పవిత్ర ఖుర్‌ఆన్ పఠించుట, బోధించుట, వినుట, వినిపించుట, ప్రార్థనలు, దైవ స్మరణ వైపు దృష్టి సారించవలెను. పాపముల నుండి తప్పించుకొనుటకు ఉపవాసం ఒక ఢాలు. కాని ఢాలును వినియోగించడం కూడ తెలిసి ఉండవలెను. లేనిచో షైతాన్ అనుక్షణం మానవున్ని తప్పుదోవ పట్టించుటకు ప్రయత్నించును. ప్రార్థనలు, దైవస్మరణ కవచం మనందరిని షైతాన్ దాడుల నుండి రక్షించును. షైతాన్‌ను ఏదో సామాన్య వస్తువుగా భావించకూడదు. అల్లాహ్ తఆలా దాసులలోని అధికులు నా మాటలకు మోసపోయి నన్ను అనుసరిస్తారని షైతాన్ ఎంతో గొప్ప చ్యాలంజ్ విసిరెను. కావున మనం రమజాన్‌లో దాని చ్యాలంజ్‌ను ఎదురించవలెను. అనంతరం మనం ప్రార్థనలు, పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలను పాటించే ఆయుధం ద్వారా షైతాన్‌ను ఎల్లప్పుడు ఎదురిస్తుండవలెను.

ఉపవాస వాస్తవికతను తెలుపుతు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించారు. ఉపవాస వాస్తవికత ప్రజలకు తెలియదు. మానవుడు ఇందులో కేవలం ఆకలి, దాహంతో ఉండుట మాత్రమే కాదు. యదార్థమేమనగా దీని ఒక వాస్తవికత, ఒక ప్రభావమున్నది. అది అనుభవంతో తెలుస్తుంది. ఎంత తక్కువగా భుజిస్తే అంతగా ఆత్మ పవిత్రమగుతుంది, దైవ స్వప్న శక్తులు పెరుగుతాయి. దీని ద్వారా అల్లాహ్ తఆలా అభీష్టమేమనగా ఒక ఆహారంను తగ్గించుకోండి రెండవ ఆహారంను పెంచుకోండి. అల్లాహ్ తఆలాకు దగ్గరగుటకు ప్రాపంచికం నుండి దూరమగుటకు దైవ స్మరణలో మనిషి నిమగ్నమై ఉండవలెను. కనుక రమజాన్‌లో పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదువుట, అర్థం చేసుకొనుడంతో పాటు ప్రార్థన, దైవ స్మరణ చాలా ముఖ్యం. మనసులో అల్లాహ్ తఆలాను కీర్తించవలెను. ప్రశంసించుటకు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంకు దైవవాణి ద్వారా అందిన ఒక దుఆ కూడ ఉన్నది.

سبحان الله وبحمده سبحان الله العظيم اللهم صل على محمد وال محمد۔

అనగా ఇదెంతో ముఖ్యమైన దుఆ. దుఆల ఆమోదం కొరకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం

ఆధారం అనివార్యం. ఇది అల్లాహ్ తఆలా ఆదేశం.

పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా పదే పదే నిష్టాపరత మార్గాలలో నడవాలని ఆదేశించెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కూడ దాదాపు ప్రతి సమావేశంలో దీనిని సూచించారు. వారి అలైహిస్సలాం ఒక పద్యపు వరుస ఇట్లు గలదు.

"ప్రతి సత్కార్యమునకు మూలం ఇదే నిష్టాపరత."

అప్పుడు అల్లాహ్ తఆలా రెండవ వరుసలను సువార్త వాణి ద్వారా ఇట్లు తెలిపెను.

"ఈ మూలం (సురక్షితంగా) ఉన్నచో అన్నియు (సురక్షితంగా) ఉండును."

ఈ నిష్టాపరతయే అల్లాహ్ తఆలాకు ఇష్టమైనది. ఇదే ప్రతి పుణ్యం వైపు తీసుకెళ్లును. నిష్టాపరత ప్రాపంచిక మలినముల నుండి పవిత్రం చేయును. అందుకే నిష్టాపరతను పొందుట ప్రతి విశ్వాసి ప్రాథమిక కర్తవ్యం.

ఈ సూక్తులలోని రెండవ సూక్తిలో ఉపవాసం గురించి కొన్ని ఆదేశాలు గలవు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ నిశ్చిత అనగా కొద్ది రోజులలో ఉపవాసాలను విధిగావించినను అల్లాహ్ తఆలా మీకు సౌకర్యం అందించాడు. కావున రోగి, ప్రయాణికుడు అనవసరంగా తమపై భారం మోపుకోకూడదు. ఆరోగ్యం కలిగిన తర్వాత లేదా ప్రయాణం ముగిసిన తర్వాత ఉపవాసాలను పూర్తి చేయగలరు. ఫర్‌జ్‌ను పాటించుట తప్పనిసరి. కాని అనవసరంగా భారం వేసుకోకూడదు. ఫిద్యా (పేద వానికి అన్నము పెట్టుట) అదేశించబడెను. కాని ఇది ప్రతి ఒక్కరికి అనివార్యం కాదు. స్థోమత గల వారికి ఈ ఆదేశమివ్వబడెను. తద్వారా రెట్టింపు పుణ్యం లభిస్తుంది. ఇదొక అదనపు పుణ్యం. ఇలాగే స్థన్య మిచ్చే తల్లులు లేదా శాశ్వత రోగులున్నారు. వారు స్థోమతను బట్టి ఫిద్యా చెల్లించాలని ఆదేశించబడెను. మీరు ఫిద్యా చెల్లించుట ఉపవాసాలకు బదులుగా ఉండును. ఫిద్యాతో పేదలకు సహాయం చేసినట్లవుతుంది. ఇక్కడ కూడ ప్రజల హక్కులను ప్రార్థనకు సమానంగా పేర్కొనబడెను. ఇస్లాం దేవుడు ఇలా ఉన్నాడు. అతడు సర్వం కరుణామయుడు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ ఫిద్యా ఎందుకు నిర్ణయించబడెనని ఒకసారి నాకు ఆలోచన కలిగింది. ఉపవాస అనుగ్రహం లభించుటకే అని అప్పుడు నాకు తెలిసినది. అల్లాహ్ తఆలా సర్వ శక్తిమంతుడు. అతడు కోరినచో ఒక బలహీన వ్యక్తికి కూడ ఉపవాసముండే శక్తి ప్రసాదించగలడు. శక్తి లభించుటయే ఫిద్యా ఉద్దేశ్యం. ఇది అల్లాహ్ తఆలా అనుగ్రహంతో లభిస్తుంది.

హుజూర్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్‌లోని సౌకర్యాలను ఆచరించుట కూడ నిష్టాపరత అనబడును. అల్లాహ్ తఆలా ఇతర రోజులలో ఉపవాసముండే అనుమతి, సౌకర్యం ప్రయాణికునికి, రోగికి ప్రసాదించాడు. ఈ ఆదేశంను కూడ పాటించవలెను. రోగి, ప్రయాణికునిగా ఉన్న వ్యక్తి ఉపవాస మున్నచో అతడు అల్లాహ్ తఆలా స్పష్టమైన ఆదేశంను వ్యతిరేకించినట్లగును. అల్లాహ్ తఆలా అనుగ్రహం తోనే మోక్షము లభిస్తుంది. తమ కర్మల బలంను చూపి ఎవరైనా మోక్షం పొందలేరు. రోగి, ప్రయాణికుడు ఉవాసమున్నచో అతడు స్పష్టమైన అవిధేయతకు పాల్పడినట్లగును. అల్లాహ్ తఆలా ఆదేశాలను పాటించుటయే నిష్టాపరత అనబడును.

అల్లాహ్ తఆలా అభీష్టం మేరకు రమజాన్ గడుపుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించు గాక! మన నిష్టాపరత ప్రమాణంను పెంచుకొనుటకు అనుగ్రహించుగాక! మనం ఎల్లప్పుడు ఇస్లాం అందమైన బోధనను పాటించువారమగుదుము గాక! ఈ రమజాన్‌లో మనం అల్లాహ్ తఆలా అనంత శుభములను పొందువారమగుదుము గాక! మన కొరకు శుభములు, కరుణామయంతో ప్రతి రోజు ఉదయించు గాక! రమజాన్‌ను మనం నిజమైన రీతిలో సద్వినియోగం చేసుకొనువారమగుదుము గాక! ఈ రమజాన్ ద్వారా మనం అల్లాహ్ తఆలాకు మరింత చేరవగుదుముగాక! ఆమోదిత దుఆలు చేయటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

జమాఅత్ ప్రగతి కొరకు, కష్టములన్ని దూరమగుటకు కూడ ప్రపంచంలోని అహ్మదీయులందరు దుఆ చేయండి. ప్రభుత్వాలు, ప్రతి దుష్టుని దుష్టత్వం నుండి అల్లాహ్ తఆలా మనందరిని రక్షించుగాక! మన ఏదేని తప్పిదం వలన మనం అల్లాహ్ తఆలా సంబంధంను కోల్పోకుండా ఉండాలని దుఆ చేయండి. అల్లాహ్ తఆలా శుభముల వర్షం మనపై సదా కురుస్తుండు గాక! ప్రపంచ ముస్లింల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారికి వివేకం, సద్బుద్ధి ప్రసాదించుగాక! వారు అవతరించిన మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్‌ను విశ్వసింతురు గాక! యుద్ధముల దుష్ప్రభావాల నుండి తపప్పించు కొనుటకు కూడ దుఆ చేయండి. ముస్లిం దేశాలు అధికారం కొరకు యుద్ధములు చేస్తున్నాయి. దీని ఫలితంగా అమయాక ప్రజలు తీవ్ర హింసకు గురవుతున్నారు. అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! వారిని క్రూరుల నుండి రక్షించుగాక!

ప్రపంచ సాధారణ పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా యుద్ధం, దాని భయానక ఫలితముల నుండి రక్షించుగాక! యుద్ధం సంభవించినచో అహ్మదీయులు కూడ ప్రభావితులగుట సహజమే. అల్లాహ్ తఆలా వారిని దాని నుండి రక్షించుగాక! దాని నుండి తప్పించుకొనుటకు ప్రతి అహ్మదీ తన నిష్టాపరత ప్రమాణికంను పెంచుకోవలెననే విషయంను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సూచించారు. ఇందుకు కూడ అల్లాహ్ తఆలా ప్రతి ఒక్కరిని అనుగ్రహంచుగాక! ఇక్కడ కూడ యు.కె.లో ముస్లింలను ఇబ్బంది పెట్టుటకు ప్రయత్నిస్తున్నారని అనిపిస్తుంది. మనల్ని మరియు ఇక్కడున్న మిగతా ముస్లింలను కూడ దీని నష్టం నుండి రక్షించుటకు దుఆ చేయవలెను. ఆమీన్

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا ۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ
وَرَسُوْلُہٗ ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ
وَالْبَغْیِ ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*